తేది 19-7-2007 వరకు వివిధ పంటల విస్తీర్ణము (హెక్టార్లలో)

| క్రమ సంఖ్య | పంట పేరు | సాధారణ విస్తీర్ణము | సాగుచేయబడిన విస్తీర్ణము |
|---|---|---|---|
| 1. | వరి | 1,18,945 | 79,244 |
| 2. | జొన్న | 9,320 | 3,521 |
| 3. | సజ్జ | 11,942 | 5,122 |
| 4. | మొక్కజొన్న | 3,336 | 2,524 |
| 5. | కంది | 33,644 | 26,270 |
| 6. | పెసర | 53,094 | 49,725 |
| 7. | మినుములు | 303 | 0 |
| 8. | వేరుశనగ | 18,300 | 14,220 |
| 9. | నువ్వులు | 10,293 | 8,870 |
| 10. | ఆముదం | 65,770 | 44,430 |
| 11. | పొద్దుతిరుగుడు | 40 | 0 |
| 12. | మిరప | 6,386 | 1,165 |
| 13. | పత్తి | 82,150 | 94,430 |
| 14. | చెరకు | 376 | 561 |
| 15. | పొగాకు | 0 | 42 |
| | మొత్తం: | 4,13,899 | 3,33,124 |

కరువు ప్రణాళిక :

ఖరీఫ్ 2006లో ఏర్పడిన కరువుకు సంబందించి 85,179 హెక్టార్లలలో నష్టపోయిన 1,14,474 మంది రైతులకు నష్టపరిహారం కింద రూ॥లు 13.63 కోట్లు జిల్లాకు విడుదల చేయబడినవి.

వడగండ్ల వర్షం :

జిల్లాలో ఏప్రిల్ మరియు మే మాసం 2007లో కురిసిన వడగండ్ల వర్షం వల్ల 19,870 ఎకరాలలో నష్టపోయిన 14,577 మంది రైతులకు నష్టపరిహారం కింద రూ॥లు 1.99 కోట్లు జిల్లాకు మంజూరు చేయబడినవి.

**గ్రామ విత్తనోత్పత్తి పథకము:–** జిల్లాలో 930 హెక్టార్లలో వరి, 70 హెక్టార్లలో కంది మరియు 40 హెక్టార్లలో ఆముదము పంటకు సంబందించి విత్తన గ్రామ పథకము నిర్వహించబడును. దీనికి అవసరమైన 700 క్వింటాళ్ల వరి, 7 క్వింటాళ్ల కంది మరియు 4 క్వింటాళ్ల ఆముదము విత్తనములు 50 శాతం సబ్సిడి పై రైతులకు సరఫరా చేయనైనది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

**ఆదర్శ రైతులు:-**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 31 మండలాల నుండి 1479 మంది ఆదర్శ రైతులను ఎంపిక చేయడమయినది. ఇట్టి ఆదర్శ రైతులకు మే-7 నుండి 12,2007 వరకు వ్యవసాయ పరిశోధన క్షేత్రము కంపాసాగర్ మరియు కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి నందు వివిధ వ్యవసాయ కార్యక్రమాలపై శిక్షణ ఇవ్వనైనది.

**సబ్సిడీపై విత్తన సరఫరా:-** జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా వివిధ మార్కెట్ కమిటీల్లో నిల్వవుంచి ఈ క్రింది విత్తనాలు 50% సబ్సిడీపై రైతులకు పంపిణీ చేయనైనది.

**రైతులకు పంపిణీ చేయబడిన విత్తనం (క్వింటాళ్ళు)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | జీలుగ | 1157 క్వి. | 5. | పెసర | 1100 క్వి. |
| 2. | మొక్కజొన్న | 144 క్వి. | 6. | నువ్వులు | 8 క్వి. |
| 3. | సజ్జ | 9 క్వి. | 7. | ఆముదం | 422 క్వి. |
| 4 | కంది | 470 క్వి. | | | |

**పంట రుణాల పంపిణీ:-** వ్యవసాయ పంట రుణాలకు సంబంధించి ఈ ఖరీఫ్‌కు రూ॥లు 424 కోట్లు లక్ష్యంగా నిర్ణయించనైనది. కాగా ఇప్పటి వరకు రూ॥ 181.06 కోట్లు పంట రుణాలు రైతులకు ఇవ్వనైనది.

**పొలంబడి:-** జిల్లాలో సమగ్ర యాజమాన్య పద్ధతులను వివిధ పంటలలో ఆచరిస్తూ తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధికోత్పత్తిని సాధిస్తూ పర్యావరణాన్ని కాపాడుతూ రైతుల భాగస్వామ్యంతో ప్రతి మండలానికి 3 చొప్పున పొలంబడి కార్యక్రమములు ఈ ఖరీఫ్‌లో నిర్వహించబడుచున్నవి.

**జింక్ సరఫరా:-** ఈ ఖరీఫ్‌కు 400 మెట్రిక్ టన్నుల జింక్ 50% రాయితీపై సరఫరా చేయడానికి లక్ష్యంగా నిర్ణయించి 400 మెట్రిక్ టన్నుల జింక్ సరఫరా చేయనైనది.

**జిప్సం సరఫరా:-** ఈ ఖరీఫ్‌కు 6000 మె.టన్నుల జిప్సం 75% రాయితీపై సరఫరా చేయడానికి లక్ష్యంగా నిర్ణయించి ఇప్పటి వరకు 272 మెట్రిక్ టన్నుల జిప్సం రైతులకు సరఫరా చేయనైనది.

**పంటల అభివృద్ధి పథకం:-** జిల్లాలో వివిధ పంటల అభివృద్ధి పథకాలైన నూనె గింజలు, పప్పు ధాన్యాలు, పత్తి పథకాల క్రింద వివిధ రకాల వ్యవసాయ పరికరాలైన చేతి పంపులు, పవర్ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు, స్ప్రింక్లర్ యూనిట్లు మరియు పైపులు సరఫరా చేయడానికి గాను జిల్లాకు రూ॥ 1.37 కోట్లు ఈ సంవత్సరం లక్ష్యంగా కేటాయించబడినవి.

**వ్యవసాయ యాంత్రికరణ:-** ఈ సంవత్సరానికిగాను ఈ పథకం కింద జిల్లాకు మండలానికి 85,000/-ల చొ॥న సస్యరక్షణ పరికరాల కొరకు మొత్తం రూ॥ 50,00,000 లు కేటాయించబడినవి.

**వానపాముల ఎరువుల తయారీ యూనిట్లు :-** ఈ సం॥ 1180 వానపాముల ఎరువుల తయారీ యూనిట్లు 75% సబ్సిడిపై మండలానికి 20 చొప్పున లక్ష్యంగా నిర్ణయించబడినవి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com